GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం- నవంబర్ 25-2023 పేజీలు : 3

## ఆలయ ఆస్తులు చోరీ చేయడం లేదు..రికవరీ చేస్తున్నాం

- సీఎం స్టాలిన్



**టీ మీడియా, నవంబర్ 24, చెన్నై:**
తమిళనాడులోని ఆలయ ఆస్తులను చోరీ చేసి విదేశాలకు విక్రయిస్తున్నారని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల చేసిన ఆరోపణలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. డీఎంకే నేతృత్వంలోని ద్రవిడ మోడల్ ప్రభుత్వం రూ.5,500 కోట్ల విలువైన ఆలయ ఆస్తులను రికవరీ చేసిందని తెలిపారు. శుక్రవారం చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సీఎం స్టాలిన్, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. 'వారి(బీజేపీ)కి భక్తి ఉంటే ఈ ఆస్తులను తిరిగి పొందినందుకు డీఎంకే ప్రభుత్వాన్ని అభినందించాలి. అయితే వారి భక్తి కేవలం ప్రజలను మోసం చేసేందుకు రూపొందించిన పగటిపూట చర్య' అని అన్నారు. కాగా, హిందువుల ఓట్లు తమకు అవసరం లేదని తాను చెప్పినట్లుగా సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్‌లు చేసిన రిటైర్డ్ పోలీసు అధికారిపై కేసు నమోదు చేసినట్లు సీఎం స్టాలిన్ తెలిపారు. ద్రవిడ మోడల్ ప్రభుత్వం పరువు తీయడానికి, పడగొట్టడానికి కొంత మంది ప్రయత్నిస్తున్నందున ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికలను సద్వినియోగం చేసుకొని వారి(బీజేపీ)కి గుణపాఠం చెప్పాలని తమిళ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ఆర్మూర్ సభలో కేసీఆర్, కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డ అమిత్ షా

**టీ మీడియా, నవంబర్ 24, నిజామాబాద్:**
ఇచ్చిన ఒక్క మాట, హామీని కేసీఆర్ నెరవేర్చలేదని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఆర్మూర్ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. టర్మరిక్ బోర్డు ఇచ్చింది బీజేపీ అని చెప్పుకొచ్చారు. నిజామాబాద్ జిల్లాలో బీడీ వర్కర్స్ కోసం ప్రత్యేక హాస్పిటల్, ఉత్తర తెలంగాణ నుంచి వెళ్లిన గల్ఫ్ బాధితుల కోసం ఎన్ఆర్ఐ పాలసీ ఇచ్చామన్నారు. బీజేపీ సర్కార్‌లో హైదరాబాద్ విమోచన దినం జరుపుతామని వెల్లడించారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి కేసీఆర్ మాట తప్పారన్నారు. బీజేపీ బీసీ ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. జీఎస్టీ మార్పులు తీసుకువస్తామని.. ఏడాదిలో నాలుగు గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందిస్తామన్నారు. డబ్బులు ఎక్కువగా ఎవరు ఇస్తే కేసీఆర్ మంత్రి వర్గంలో వారే ఉంటారని తెలిపారు. అవినీతి కేసీఆర్‌ను గద్దె దింపాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించి, పేపర్ లికేజి ఘటనపై విచారణ జరిపి జైల్‌కు పంపుతామని స్పష్టం చేశారు. కేసీఆర్ కార్ స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీతో సుపరిపాలన సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్‌లో కేవలం మంత్రి పదవి పొందాలంటే ఢిల్లీలో చర్చించాలి అని.. అలాంటి పార్టీ అవసరమా అని అమిత్ షా ప్రశ్నించారు.

## అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ అమలు చేస్తాం

- ప్రియాంక గాంధీ



**టీ మీడియా, నవంబర్ 24, పాలకుర్తి:**
తెలంగాణలో యువశక్తి, నారీశక్తిని చూస్తే.. గర్వంగా అనిపిస్తోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జనగామ జిల్లా పాలకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆమె పాల్గని ప్రసంగించారు. పాలకుర్తిలో ఒక కుటుంబం ప్రజలకు ఎంతో సేవ చేస్తే.. మరో కుటుంబం ప్రజల భూములు లాక్కుందని ఆరోపించారు."తెలంగాణ రాష్ట్రం ప్రజల త్యాగాల వల్ల ఏర్పడింది. త్యాగాల మీద ఏర్పాటైన రాష్ట్రం అభివఅద్ధి చెందాలని భావించాం. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అందరి ఆకాంక్షలు నెరవేరాలి. ప్రాణత్యాగం చేసిన అమరుల ఆకాంక్షలు నెరవేరాయో.. లేదో.. ప్రజలు ఆలోచించాలి. యువత సాధించుకున్న ఈ తెలంగాణలో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి? ఈ పదేళ్లలో ప్రభుత్వం ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చింది? నిరుద్యోగంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది. ఈ ప్రభుత్వం నిర్వహించిన ఉద్యోగ పరీక్షల్లో ఎంతో అవినీతి జరిగింది. ఉద్యోగ పరీక్షల పేపర్లు లీక్ కావడంతో యువత నిరాశకు గురయ్యారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక యువతి ఆత్మహత్య చేసుకుంటే ఆమె చావు గురించి ఈ ప్రభుత్వం వ్యంగ్యంగా మాట్లాడింది. ఆ యువతి పరీక్షకు దరఖాస్తు చేసుకోలేదని మాట్లాడారు. కాంగ్రెస్ గెలిస్తే.. నిరుద్యోగుల కష్టాలు తొలగిపోతాయి. అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ అమలు చేస్తాం. పేపర్ లీకేజీలను అరికడతాం.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల కష్టాలు తొలగిపోతాయి. ప్రతి మహిళ ఖాతాలో నెలకు రూ.2,500 వేస్తాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం. కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల అన్ని వస్తువుల ధరలు పెరిగాయి. జీఎస్టీ వల్ల నిత్యావసరాల ధరలు పెరిగాయి. వస్తువుల ధరలు తగ్గాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలి. అన్ని వర్గాలకు అన్యాయం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ఎక్స్‌పైరీ డేట్ దగ్గరపడింది" అని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు.



## తెలంగాణలో దోపిడీ, దౌర్జన్యాలతో కూడిన నియంత పాలన

- వైఎస్ షర్మిల

**టీ మీడియా, నవంబర్ 24, హైదరాబాద్ :**
'తెలంగాణలో పదేళ్లుగా సాగింది సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య అభివృద్ధి కాదు ..అవినీతి,దోపిడీ, దౌర్జన్యాలతో కూడిన నియంత పాలన" అని తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్‌పై వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ట్వీట్ చేశారు. ఆఫ్ఘనిస్తాన్ ను తలపించిన తాలిబాన్ల పాలన.5 లక్షల కోట్లు అప్పులు చేసి,ఒక్కో నెత్తిమీద 2 లక్షల అప్పు మోపి తెలంగాణ తలసరి ఆదాయం పెరిగిందని ప్రజెంటేషన్లు ఇచ్చుకోవడానికి సిగ్గుండాలే.

దేశంలో ఉద్యోగాల కల్పనలో రాష్ట్రం నెంబర్ 1 ఉంటే.. నిరుద్యోగులు 50 లక్షల మంది ఎందుకున్నట్లు? ఉద్యోగాలిస్తే వందలాది మంది ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నట్లు? 10 ఏళ్లలో పట్టుమని 65 వేల ఉద్యోగాలు ఇవ్వచేతకాని మీరు..ఇంటికో ఉద్యోగం ఇచ్చినట్లు,నిరుద్యోగులను ఉద్ధరించినట్లు బహిరంగ చర్చకు సవాళ్లు విసురుతున్న తీరుకు నవ్వాలో, ఏడవాలో అర్థం కాకుండా ఉంది. మీ దరిద్రపు పాలనలో టీఎస్పీఎస్సీ లీకుల బాగోతం దేశమంతా ఎరుకే. ఇంకా నిరుద్యోగులు మిమ్మల్ని నమ్ముతారని కల్లబల్లి కబుర్లు చెప్పడం మీ అవివేకానికి నిదర్శనం' అని పేర్కొన్నారు.

## రేషన్ కార్డు ఇవ్వని మీకు ఓటు అడిగే హక్కు లేదు

- డిసెంబర్ 3న హమాలీ సభ్యత్వం తీసుకోవటానికి సిద్దంగా ఉండాలి
- మంత్రి నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ నేత రాచాల యుగంధర్ గౌడ్ ఫైర్



**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయని బిఆర్ఎస్ పార్టీకి ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.

శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ప్రజలతో ఎన్నికై మంత్రి పదవి పొందిన నిరంజన్ రెడ్డి తన పదవిని అడ్డం పెట్టుకుని అభివృద్ధి పేరిట అవినీతికి,అరాచకాలకు పాల్పడ్డారని, దేవాదాయ, పెబ్బేరు సంత భూమితో పాటు కృష్ణా నదిని సైతం ఆక్రమించాడని ఆరోపించారు. భూ ఆక్రమణ ఆరోపణలపై మీడియాను తీసుకెళ్తానని ప్రగల్భాలు పలికిన మంత్రి నేటి వరకు కూడా ఎందుకు తీసుకెళ్లలేదో ప్రజలకు చెప్పాలన్నారు. గిరిజన బిడ్డను అడ్డం పెట్టుకుని సబ్సిడీలు, కాంట్రాక్టులు, అక్రమాస్తులు కూడబెట్టుకున్న మంత్రి ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టించారని విమర్శించారు.గతంలో కూడా ప్రజల తరపున ప్రశ్నించిన బీసీ నాయకులపై అనేక కేసులు పెట్టించడమే గాక, ఉద్యమకారులను పోలీసుల చేత విచక్షణా రహితంగా కొట్టించిన ఘనత కూడా మంత్రికే దక్కిందన్నారు. నర్సింగ్ కళాశాల భగీరథ ఫంక్షన్ హాల్లో, బిఎస్సి అగ్రికల్చర్ కళాశాల కోళ్ల ఫామ్ లలో నిర్వహించటం అభివృద్దా అని సూటిగా ప్రశ్నంచారు. అవినీతి, అరాచక మంత్రికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, నిరుద్యోగులకు అవహేళన చేసి మాట్లాడిన మంత్రి డిసెంబర్ 3న హమాలీ సభ్యత్వం తీసుకోటానికి సిద్దంగా ఉండాలన్నారు. మంత్రి తన క్యాంపు కార్యాలయం ఖాళీ చేయకుండా, అధికారిక వాహనాలను సైతం ప్రచారానికి వాడుకుంటున్న కూడా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోకపోవటం సరికాదన్నారు. ప్రజల మద్దతు కోల్పోయిన మంత్రి డబ్బుల ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని, ఇవాళ, రేపు కోట్లాది రూపాయలు పంపిణీ చేసేందుకు సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయని, వీటిపై ఎన్నికల అధికారులు నిఘా పెట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ సైతం డమ్మీ అయ్యారని, ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోవట్లేదన్న విమర్శలు వస్తున్నాయని, ప్రజలు కట్టిన పన్నుల ద్వారా జీతాలు తీసుకుంటూ నాయకులు చెప్పినట్టు పని చేయడం సమంజసం కాదన్నారు.

అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని, ఎన్నికలు సజావుగా జరపాలని కేంద్ర ఎన్నికల కమిషన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో అంజన్న యాదవ్, మురళీధర్ గౌడ్, టైలర్ కృష్ణ, తిరుపతి యాదవ్, ఎడవల్లి భాస్కర్, సత్తయ్య, రమేష్ నాయక్, కిషన్, వెంకటేష్ యాదవ్, రంగదాస్ గోపాల్ యాదవ్ తదతరులు పాల్గొన్నారు.




## ఎన్నికలంటే ఓట్ల పండుగ కాదు ఐదేళ్ల భవిష్యత్తు

- ఆలోచించి ఓటు వేయాలి
- మంత్రి హరీశ్ రావు

**టీ మీడియా, నవంబర్ 24, కామారెడ్డి :**
ఎన్నికలంటే ఓట్ల పండుగ కాదు ఐదేళ్ల భవిష్యత్తు. అమెరికా నుంచి వచ్చిన వాళ్లు నాయకులను డబ్బు సంచులతో కొనాలని చూస్తున్నారు. కానీ ఎల్లారెడ్డి ప్రజలను కొనలేరని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎల్లారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సురేందర్‌కు మద్దతుగా ఎల్లారెడ్డిలో నిర్వహించిన రోడ్ షో లో పాల్గొని మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఐదు గ్యారంటీలు అని చెప్పి నట్టేట ముంచింది. ఎవరికైనా అనుమానం ఉంటే కర్ణాటక సరిహద్దు దగ్గరే ఉంది కాబట్టి స్వయంగా వెళ్లి తెలుసుకోవచ్చున్నారు. గత బీజేపీ పాలనలో 9 గంటల కరెంట్ ఇస్తే కాంగ్రెస్ వచ్చిన తర్వాత 4, 5 గంటలు మాత్రమే ఇస్తుంది. తమ పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టయిందని అక్కడి రైతులు చెప్తున్నరు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 3 గంటలు కరెంట్ చాలు అంటున్నడు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 5 గంటలు చాలు అంటున్నడు. 24 గంటల కరెంట్ ఇచ్చే కేసీఆర్ ఉండగా కాంగ్రెస్ ని నమ్మి మోసపోదామా? గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉచిత కరెంట్ అని చెప్పి ఉత్తుత్తి కరెంట్ చేసింది నిజం కాదా? రాత్రి పూట కరెంట్ ఇస్తే పాములు, తేళ్లు కరిచి, కరెంట్ షాకులు కొట్టి రైతులు చనిపోయింది వాస్తవం కాదా? కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా? కరెంట్ కావాలంటే కారుకే గుద్దాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు దేవుడెరుగు కానీ ఆర్నెల్లకు ఒక సీఎం మారుడు మాత్రం పక్కా అని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

## చంద్రబాబు బెయిల్ పై విచారణ వాయిదా

**టీ మీడియా, నవంబర్ 24, అమరావతి:**



టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఐఆర్ఆర్, ఇసుక కేసుల్లో తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చంద్రబాబు విషయంలో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ధర్మాసనం ఆదేశించింది. సీఐడీ తరపున అడ్వకేట్ జనరల్ వాదనల కోసం ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసును ఈనెల 29న, ఇసుక కేసును ఈనెల 30కి హైకోర్టు వాయిదా వేసింది. కాగా.. చంద్రబాబు నాయుడిపై నమోదైన ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు కేసు, ఇసుక కేసుకు సంబంధించి ముందస్తు బెయిల్ కావాలంటూ బాబు తరపు న్యాయవాదులు గురువారం సాయంత్రం వరకు వాదనలు వినిపించారు. శుక్రవారం ఐఆర్ఆర్, ఇసుక కేసులో అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించాల్సి ఉంది. అయితే అడ్వకేట్ జనరల్ వేరే కోర్టులో ఉన్నారని సీఐడీ తరపున అడిషనల్ పీపీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో అడ్వకేట్ జనరల్ వాదనల కోసం ఐఆర్ఆర్ కేసును ఈనెల 29న, ఇసుక కేసును ఈనెల 30కి వాయిదా వేసింది. ఈ రెండు కేసుల్లో కూడా తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు మద్యం కేసులో ఇప్పటికే చంద్రబాబు, ప్రభుత్వం వాదనలు పూర్తి అయ్యాయి. సోమవారం కోర్టు సమయం ముగిసే లోపు రిటర్న్ ఆర్గ్యుమెంట్స్ కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ కేసుకు సంబంధించి కూడా వెంటనే తీర్పు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం పెండింగ్‌లో ఉన్న కేసులపై హైకోర్టులో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఛత్తీస్‌గఢ్ ఇనుప ఖనిజం గనిలో పేలుడు


- ఒకరు మృతి



**టీ మీడియా, నవంబర్ 24, రాయ్‌పూర్ :**
ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ జిల్లాలోని ఇనుప గనిలో శుక్రవారం ఐఇడి పేలుడు జరిగింది. ఈ ఘటనలో ఓ కార్మికుడు మరణించగా, మరో కార్మికునికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. పేలుడు అనంతరం మరో కార్మికుడు గల్లంతైనట్లు వెల్లడించారు. రాజధాని రాయ్‌పూర్‌కి 350 కి.మీ దూరంలో ఉన్న ఛోటే డోంగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆమ్ దాయ్ ఘాటి ఇనుప ఖనిజం గనిలో ఉదయం 7.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ముగ్గురు కార్మికులు ఖనిజాన్ని వెలికి తీసేందుకు గనిలోకి వెళ్లారని, అదే సమయంలో మావోయిస్టులు అమర్చిన ఐఇడి పేలిందని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. జయస్వాల్ నెకో ఇండిస్టీస్ లిమిటెడ్ (జెఎన్ఐఎల్) కి అమ్ దాయ్ ఘాటిలోని ఇనుప ఖనిజం గనిని కేటాయించారు. అయితే ఈ ప్రాజెక్టును మావోయిస్టులు చాలాకాలంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. మృతుడిని రితేష్ గగ్గాగా గుర్తించామని అధికారులు తెలిపారు. గాయపడిన వ్యక్తి ఉమేష్ రాణాను స్థానిక ఆస్పత్రిలో చేర్చామని చెప్పారు. గల్లంతైన మరో కార్మికుడు శ్రవణ్ గగ్దా కోసం గాలిస్తున్నామని అన్నారు.

## డీప్‌ఫేక్ అంశంపై ఆఫీసర్‌ను నియమిస్తున్నాం

- కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్



**టీ మీడియా, నవంబర్ 24, న్యూఢిల్లీ:**
సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న డీప్‌ఫేక్ వీడియోలపై కేంద్రం సీరియస్‌గా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ అంశాన్ని పరిశీలించేందుకు ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. డీప్‌ఫేక్ కాంటెంట్ విషయంలో చర్యలు తీసుకునేందుకు ఆ ఆఫీసర్‌ను నియమించనున్నట్లు ఆయన చెప్పారు. సోషల్ మీడియా కంపెనీలతో జరిగిన సమావేశం తర్వాత ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. డీప్‌ఫేక్ వీడియోలు సృష్టిస్తున్న వారిపై జరిమానాలు విధిస్తామని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంంత్రి అశ్విని వైష్ణవ్ కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. తప్పుడు సమాచార వ్యాప్తిని నియంత్రించడం కంపెనీల బాధ్యతే అని, అలాంటి కాంటెంట్ ఉంటే వాటిని 36 గంటల్లోనే తొలగించాలని, ఐటీ రూల్స్ 2021 ప్రకారం చర్యలు ఉంటాయని మంత్రి చంద్రశేఖర్ తెలిపారు. డీప్‌ఫేక్‌లను క్రియేట్ చేసి, సర్క్యూలేట్ చేసేవారికి లక్ష జరిమానాతో పాటు మూడేళ్ల జైలుశిక్ష విధించనున్నట్లు కేంద్రం పేర్కొన్నది.

## రాజౌరీలో ఏకే 47 రైఫిళ్లు, ఆయుధాలు సీజ్

**టీ మీడియా, నవంబర్ 24, జమ్మూ:**
జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల నుంచి రెండు ఏకే-47 రైఫిళ్లు, 10 మ్యాగ్జిన్లు, ఇతర ఆయుధాలను భద్రతా దళాలు సీజ్ చేశాయి. రాజౌరీ జిల్లాలోని కాల్‌కోట్ లో ఉన్న బాజీమాల్ ఏరియాలో ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. రాజౌరీ ఎదురుకాల్పుల్లో మరణించిన అయిదు మంది ఆర్మీ సిబ్బందికి శుక్రవారం పుష్ప నివాళి అర్పించారు. రోమియో ఫోర్స్ ప్రధానకార్యాలయంలో ఆ ఈవెంట్ జరిగింది. సీనియర్ ఆర్మీ ఆఫీసర్లు నివాళి అర్పించారు. నార్తర్న్ కమాండ్‌కు చెందిన కమాండింగ్ చీఫ్ జనరల్ ఆఫసర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక ప్రకటన చేశారు. భారత్‌లోకి చొరబడుతున్న ఉగ్రవాదుల్లో .. పాకిస్థాన్ మాజీ సైనికులు ఉన్నట్లు ఆయన తెలిపారు. మరో ఏడాదిలో జమ్మూకశ్మీర్ నుంచి ఉగ్రవాదాన్ని అంతం చేయనున్నట్లు ద్వివేది చెప్పారు.

## మానవతా దృక్పథంతో పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి దీవించండి

- ఎమ్మెల్సీ కవిత



**టీ మీడియా, నవంబర్ 24, నిజామాబాద్ :**
వచ్చే ఐదేళ్లలో పేదల సొంతింటి కలను తాము నిజం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నిజామాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ గుప్తా తరపున నాగారంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ రాక ముందు ఈ నగరంలో దయనీయ పరిస్థితి ఉండేది. ఇప్పుడు అన్ని సౌకర్యాలు కల్పించాం. ఈ కాలనీని దత్తత తీసుకుని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ కొత్త మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలు పేదలకు ఎంతో ఉపయోగపడతాయి. కేసీఆర్ ఏది చెప్పినా అది చేసి చూపెడతారు. కాంగ్రెస్ పాలనలో కేవలం ఒక్కటే మైనారిటీ పాఠశాల ఉండేది. ఇప్పుడు జిల్లాలో 23 మైనార్టీ పాఠశాలలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గడిచిన 10 ఏళ్లలో తెలంగాణలో ఎక్కడ కూడా మత ఘర్షణలు జరగలేదన్నారు. రానున్న ఐదేళ్లలో పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు చర్యలు తీసుకుంటాం. నిజామాబాద్ ఐటీ హబ్?లో 3200 ఉద్యోగాలు కల్పించాం. రానున్న ప్రభుత్వంలో విద్య, వైద్యం మరింత మెరుగు పరుస్తాం. కొత్త బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తామని కవిత హామీ ఇచ్చారు.

## 80 లీటర్ల మద్యం పట్టివేత

- అడ్డాకల్ ఎస్ఐ మాధవరెడ్డి



**టీ మీడియా, నవంబర్ 24, అడ్డాకుల:**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, అడ్డాకుల పోలీసులు టోల్ గేట్ సమీపంలో వాహనాల తనిఖీకి చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. అడ్డాకుల మండల కేంద్రంలో తనిఖీలో భాగంగా శుక్రవారం పోలీసులు తనిఖీ చేస్తుండగా మద్యం తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకున్నారు. పట్టుకున్న వాహనంలో 355 ఐబి క్వార్టర్లు, 90 రాయల్ స్టాగ్ క్వార్టర్లు, మొత్తం 445 బాటిల్లు, 80 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం విలువ సుమారు 88,000 ఉండొచ్చని మద్యం తరలిస్తున్న వ్యక్తి సురేష్, ముసపేట్ పై బొలెరో వాహనం డ్రైవర్ కాశన్న పై కేసు నమోదు చేసీ దర్యాప్తు చేస్తున్నట్లు అడ్డాకుల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాధవరెడ్డి తెలిపారు.

# భారత్ అప్పీల్‌ను విచారించేందుకు సమ్మతించిన ఖతార్

**టీ మీడియా, నవంబర్ 24, దోహా :**
గూఢచర్యం ఆరోపణల కేసులో గత నెలలో శిక్ష పడిన ఎనిమిది మంది మాజీ భారత నావికాదళ సిబ్బందికి మరణశిక్షపై భారత్ చేసిన అప్పీల్‌ను విచారించేందుకు ఖతార్ కోర్టు అంగీకరించింది. అప్పీల్‌ను పరిశీలించిన తర్వాత ఖతార్ కోర్టు విచారణ తేదీని ప్రకటిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. గత కొన్ని నెలలుగా ఖతార్ నిర్బంధంలో ఉన్న భారత్‌కు చెందిన ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారులకు అక్కడి కోర్టు ఇటీవల మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. మాజీ నేవీ అధికారులందరూ భారత నౌకాదళంలో 20 ఏళ్ల వరకు విశిష్ట సేవా రికార్డును కలిగి ఉన్నారు. శిక్షకులతో పాటు పలు కీలక పదవులను నిర్వహించారు. నివేదిక ప్రకారం.. భారత నౌకాదళానికి చెందిన ఎనిమిది మంది అధికారులను గూఢచర్యం కేసులో ఖతార్ గతేడాది ఆగస్టులో అరెస్ట్ చేసింది. అయితే వారిపై ఉన్న ఆరోపణలను ఖతార్ బహిరంగ పరచలేదు. వారి బెయిల్ పిటిషన్‌లను అనేకసార్లు తిరస్కరించింది. ఖతార్‌లోని ఫస్ట్ ఇన్‌స్టాన్స్ కోర్టు గత నెలలో వారికి మరణశిక్ష విధిస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. వారికి అక్కడి న్యాయస్థానం అక్టోబర్ చివరి వారంలో మరణశిక్ష విధించింది. అదుపులోకి తీసుకున్న మాజీ అధికారులలో ఒకరి సోదరి మీతూ భార్గవ తన సోదరుడిని విడిపించేందుకు జోక్యం చేసుకోవాలంటూ ఈ ఏడాది జూన్ 8న ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేస్తూ ఎక్స్ (ట్విటర్)లో ట్వీట్ చేసింది.




# ప్రయాణికుల సమస్యను పరిష్కరించిన డిపో మేనేజర్ వేణుగోపాల్

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నుండి గణపురం- మహబూబ్ నగర్ ఎక్స్ప్రెస్ బస్సులు ను శుక్రవారం ప్రారంభించిన డిపో మేనేజర్ వేణుగోపాల్. తేది 24 శుక్రవారం రోజు టీఎస్ ఆర్టీసి వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ చాలాకాలం నుండి ప్రయాణికులు ఘణపురం ద్వారా మహబూబ్ నగర్ కు ఎక్స్ప్రెస్ బస్సులు నడపమని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల కోరిక మేరకు ప్రతిరోజు వనపర్తి నుండి ఉదయం 6. 30 గంటలకు 7.30. 8.15 .9-30.10.45.11.15. 13.20.14.15.14.30. 17.00.17.45.18.00 మూడు బస్సులను మహబూబ్ నగర్ నుండి ఉదయం 8-15. 9-15. 9-45. 11.30.12.30.12.45. .15.15.16.15.18.45 .19.00.19.30. ఈ టైంలో బస్సులు నడపబడుచున్నవి కావున ప్రయాణికులు వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ గౌడ్ ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పాలిటెక్నిక్ కు పూర్వ వైభవం తీసుకువస్తా

- బిజెపి అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ మైదానం,బాయ్స్ గ్రౌండ్ మైదానం ఎకో పార్కులో ఉన్న మార్నింగ్ వాకర్స్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరింది. టిఆర్ఎస్ ప్రభుత్వం నోటి మాటలకే పరిమితమైంది. బిజెపి ప్రభుత్వం రాగానే పాలిటెక్నిక్ పూర్వ వైభవం తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వాన్ని నిధులతో పర్యాటక కేంద్రంగా మారుస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వనపర్తి బాయ్స్ గ్రౌండ్లో కూరగాయల మార్కెట్లో రైతుల సమస్యలను తెలుసుకొని వారికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా పండించిన కూరగాయలను అమ్ముకునే వీలుగా షెడ్లను ఏర్పాటు చేసి కూరగాయలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం ప్రచారంలో భాగంగా కశింనగర్, నాగమ్మ తండా, ఎద్దుల గేరి, కందిరీగ తండా లో మహిళలు, యువతి యువకులు వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞ రెడ్డి కి హారతిని ఇచ్చి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్ నాయుడు, అధికార ప్రతినిధి పెద్ది రాజు , టౌన్ బీజేవైఎం అద్యక్షులు గజరాజుల తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి అంటే ఏమిటో తొమ్మిదిన్నరేండ్లలో చేసి చూపించాం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**టీ మీడియా, నవంబర్ 24, హైదరాబాద్ :**
అభివృద్ధి అంటే ఏమిటో తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం పద్మారావు నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చామన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్‌గా నిలిపామని స్పష్టం చేశారు. ఆచరణ సాధ్యం కాని కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మొద్దన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి కర్ణాటక ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసగించిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.

# బిజెపి అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలి

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
పెద్దమందడి మండలంలో వీరాయిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞా రెడ్డి ని గెలిపించడంలో భాగంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ భవిష్యత్తు జాతి ఉపకులాల ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనలో భాగంగా శ్రీ నరేంద్ర మోడీ భారత ప్రధాని ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీని విశ్వాసంతో పూర్తిస్థాయిలో బిజెపి ఎమ్మెల్యే అనుజ్ఞ రెడ్డి నీ ప్రచారానికి అధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్న కేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్, వనపర్తి జిల్లా అధ్యక్షులు ఘణపురం మండల అధ్యక్షులు లక్ష్మణ్ మాదిగ, శ్యామ్ మాదిగ, యాదయ్య మాదిగ, శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# కదం తొక్కిన గ్రామాలు కదిలొచ్చిన జనాలు

- అడుగడుగునా మేఘరెడ్డి కి అపూర్వ స్వాగతం

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి పెద్దమందడి మండల పరిధిలోని జంగమయ్యపల్లి బలిజపల్లి ఎర్రగట్టు తండా పామిరెడ్డిపల్లి వీరాయపల్లి గ్రామాలలో తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎర్రగట్టు తండాలో తన ప్రచారాన్ని ప్రారంభించిన ఆయనకు గిరిజన మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జంగమయ్యపల్లి బలిజపల్లి గ్రామాలకు చేరుకున్న ఆయనకు జంట గ్రామాల నుంచి అశేషంగా తరలివచ్చిన జనం మంగళ హారతులతో డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి ఘన స్వాగతం పలికారు. అవినీతి అరాచక పాలన కొనసాగుతుందని గత పదేళ్లుగా అభివృద్ధి ముసుగులో పూర్తి అవినీతి పాలన కొనసాగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలాలు దేవుడు మాన్యాలు కనిపించిన గుట్టలన్నింటినీ మాయం చేశారని. అభివృద్ధి పేరుతో కమిషన్లు దండుకొని సొమ్ము చేసుకున్న నాయకులు నేడు శ్రీరంగనీతులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యే



తనకు ఏ విధంగానూ సమవుజ్జి కాదని తాను బస్సుల్లో తిరిగే రోజుల్లోనే నేను కారులో తిరుగుతూ రాజకీయాలు చేశానని మేఘారెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్ గా ఎమ్మెల్యేగా గత 30 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నానని వార్డు నెంబర్ గా గెలవలేని ఆయన ఉద్యమ ముసుగులో ఎమ్మెల్యే సీటు సంపాదించుకొని నేడు ఎగిసిపడుతున్నాడని దుయ్యబట్టారు. వనపర్తి లో ఈ అరాచక పాలనను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ అస్తం గుర్తుపై ఓటేసి తనను ఆశీర్వదిస్తే అన్ని రంగాలుగా వనపర్తిని కాపాడుకుంటానని ఆయన ప్రజలకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు పెన్షన్ తో పాటు ఇంట్లో ఉన్న మహిళా సంఘం సభ్యురాలికి 2500 ఆర్థిక సహాయం అందుతుందని. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పేరున 5 లక్షల ఆర్థిక సహాయం ఇంటి స్థలం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన రైతు భరోసా ద్వారా 15 వేల పంట సహాయం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం లాంటి అనేక పథకాలు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిందని కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తను గెలిపిస్తే సంక్రాంతి పండుగ నుంచి మనకు మంచి రోజులు వచ్చినట్లేనని ఆయన పేర్కొన్నారు. అనంతరం పామిరెడ్డిపల్లి వీరయ్య పల్లి గ్రామాలకు చేరుకున్న ఆయనకు గ్రామస్తులు అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్ పాంరెడ్డిపల్లి సర్పంచ్ సిద్దయ్య. ముందర తండా సర్పంచ్ జయంతి చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ.. నాయకులు శ్రీశైలం, రమేష్ గౌడ్ గిరిజ సుభాష్ గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- హోం మంత్రి మహమూద్ అలీ

**టీ మీడియా, నవంబర్ 24, మహబూబ్ నగర్ :**
నిత్యం తన నియోజకవర్గం అభివృద్ధి కోసమే పరితపించే మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు మరొకసారి అవకాశం ఇవ్వండి. ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపండి. అభివృద్ధిని కొనసాగించడంతోపాటు మీకు ఇప్పటిలాగే ఎప్పటికీ ఆపదలో అండగా ఉంటాడని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ వల్లే సాధ్యమని ఆయన అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని షాసాబ్ గుట్ట, మోటర్ లైన్ మసీదుల వద్ద నమాజ్ అనంతరం మంత్రులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షాసాబ్ గుట్ట దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైనారిటీ సోదరులకు చేసిన అభివృద్ధిని వివరించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మహబూబ్ నగర్ అంటేనే భిన్నత్వంలో ఏకత్వానికి, మతసామరస్యాలకు నిలయంగా మార్చామన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటి హజ్ హౌస్ మహబూబ్ నగర్ లో నిర్మించామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ ఇబ్రహీం, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షబ్బీర్, మైనార్టీ నాయకులు జావేద్ బేగ్ తదితరులు ఉన్నారు.





# పోలీస్ లు భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలి

- జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ, వనపర్తి జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది చేయాల్సినవి/ చేయకూడని విధుల జాబితాను సిద్ధం చేసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా లిఎస్పీ రక్షిత కె మూర్తి మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు తమ హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నియంత్రణలో పోలీస్ యంత్రాంగం క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో విధులలో ఉన్న స్టాటిక్ పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లు తమ ఓటు వేసిన తర్వాత పోలింగ్ బూత్, పోలింగ్ స్టేషన్ చుట్టూ తిరగకుండా చూసుకోవాలన్నారు. ఓటింగ్ చివరి గంటలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ యొక్క 100 మీటర్ల వ్యాసార్థంలో గుమిగూడడం/వాహనాలు నిలపడం వంటి లేకుండా చూడలన్నారు. పోలీస్ స్టేషన్, ఎస్హెచ్ఓ మొబైల్ పార్టీ ఇంచార్జ్ , క్యూఆర్టీ/ ఎస్ఎస్టీ మొదలైన ముఖ్యమైన ఫోన్ నంబర్‌లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు మొబైల్ పార్టీకి లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలియజేయాలన్నారు. ఓటర్లను క్యూలైన్లో నిలబెట్టాలని, అగ్గిపెట్టెలు, యాసిడ్, సెల్ ఫోన్లు, ఇంక్ పెన్నులు, నీళ్ల సీసాలు, మారణాయుధాలు, తుపాకీలు మొదలైన నిషేధిత పదార్థాలతో ఎవరినీ పోలింగ్ స్టేషన్‌లోకి అనుమతించవద్దన్నారు. ప్రిసైడింగ్ అధికారి ప్రత్యేకంగా అభ్యర్థించకపోతే ఏ పోలీసు అధికారి పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించకూడదన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించాలి

- ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్
- డా. జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణంలోని మక్కా మసీద్ దగ్గర ఎన్నికల ప్రచారం చేసిన మాజీమంత్రి ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . వనపర్తి పట్టణంలోని మక్కా మసీద్ దగ్గర ముస్లిం సోదరులకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెగా రెడ్డి గారికి చేతు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మసీద్ దగ్గర ప్రచారం చేసిన మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, డి కిరణ్ కుమార్, అడ్వకేట్ రాష్ట్ర మైనారిటీ నాయకులు కమ్మర్ మియా, రాష్ట్ర మైనార్టీ నాయకులు అత్తర్ , జిల్లా మైనార్టీ అధ్యక్షులు సమ్మద్ అనీష్, వంశీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, నాగరాజు, వెంకటేశ్వర రెడ్డి, ఇండియన్ భాష, రామ్ రెడ్డి, ఏర్పుల రవి, వనపర్తి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్షయ్ సందీప్ పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లక్షెట్టిపేటలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**టీ మీడియా, నవంబర్ 24, లక్షెట్టిపేట :**
లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలలో భరోసా కల్పించేందుకు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ రెమా రాజేశ్వరి ఐపిఎస్, డిసిపి సుధీర్ రామ్నాథ్ కేకన్, ఏసిపి తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు సిఆర్ పి ఎఫ్ సిబ్బంది, లక్షెట్టిపేట పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక ఉత్కూర్ చౌరస్తా నుండి ప్రారంభమై గాంధీ చౌక్, పాతబస్టాండ్, కోర్ట్, గోదావరి రోడ్డు, అంగడిబజార్ మీదుగా మహాలక్ష్మి వాడ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లక్షెట్టిపేట సి.ఐ కృష్ణ మాట్లాడుతు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రజలకు నమ్మకం కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. శాసనసభ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ లోప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయాందోళనకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మరియు పోలింగ్ రోజున సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కవాతులో లక్షెట్టిపేట, దండేపల్లి,జన్నారం మండల ఎస్.ఐ లు లక్ష్మణ్,ప్రసాద్,సతీష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బైక్ ప్రమాదంలో యువకుడి మృతి


**టీ మీడియా, నవంబర్ 24, లక్షెట్టిపేట :**
లక్షెట్టిపేట పట్టణంలోని బీట్ బజార్లో గురువారం సాయంత్రం జరిగిన బైక్ ప్రమాదంలో దాసరి రాకేష్ 23 సంవత్సరాల యువకుడు మృతి చెందాడు. మృతుడు దర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వాడు. లక్షెట్టిపేట పట్టణంలో తన అక్క బావ ఇంట్లో ఉన్న ఒక శుభ కార్యంకు వచ్చి బందువుల బైక్ తీసుకుని మరో ఇద్దరు బందువులు అయిన శాంతికుమార్, శుశాంతును ద్విచక్ర వాహనం పై ఎక్కించుకుని వెల్తుండగా బీట్ బజార్ లో కారుని ఒవర్టేక్ చేస్తు అదుపు తప్పి కింద పడి మరో కారుని డీకొట్టడం జరిగింది. గాయపడ్డ ముగ్గురిని మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం 6.30గంటలకు చనిపోయాడు. గాయాలతో శాంతికుమార్,శుశాంత్ ఇద్దరు మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుని తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగింది.




# ముంబై ఎయిర్‌పోర్ట్‌ను పేల్చివేస్తామని బెదిరింపు

- వ్యక్తి అరెస్ట్

**టీ మీడియా, నవంబర్ 24, ముంబై :**
మహారాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) శుక్రవారం కేరళకు చెందిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసింది. తనకు బిట్‌కాయిన్‌లో పది లక్షల డాలర్లు చెల్లించకుంటే ముంబై చత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పేల్చివేస్తానని హెచ్చరించిన వ్యక్తిని ఏటీఎస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తమ ఫీడ్‌బ్యాక్ ఇన్‌బాక్స్‌కు గురువారం బెదిరింపు ఈమెయిల్ వచ్చిందని ఎయిర్‌పోర్ట్‌ను నిర్వహిస్తున్న ఏటీఎస్ తెలిపింది. తాను చెప్పిన అడ్రస్‌కు పది లక్షల డాలర్ల విలువైన బిట్‌కాయిన్స్ పంపకుంటే విమానాశ్రయాన్ని పేల్చివేస్తామని ఇది ఫైనల్ వార్నింగ్ అంటూ సదరు వ్యక్తి ఈమెయిల్‌లో బెదిరించాడు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఏటీఎస్ సైబర్ సెల్ దర్యాప్తు చేపట్టి ఐపీ అడ్రస్ ద్వారా వ్యక్తి కేరళలో ఉన్నట్టు గుర్తించారు. కేరళకు వెళ్లిన ఏటీఎస్ బృందం నిందితుడిని అరెస్ట్ చేసి ముంబైకి తరలించింది. ఆపై ఏటీఎస్ టీం నిందితుడిని సహర్ పోలీసులకు అప్పగించింది. నిందితుడికి సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.





# ఇంటింటా ప్రచారంలో స్వతంత్ర అభ్యర్ధి

- గంగవరం రామకృష్ణారెడ్డి

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలోని పీర్లగుట్ట శ్వేతా నగర్ లో వనపర్తి ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి ఇంటింటా ప్రచార నిర్వహించి బ్యాలెట్ పేపర్ లోని ఎనిమిదో నెంబర్ రోడ్ రోలర్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వంహిచారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నించే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపండి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేస్తున్నాయి..
- ఈ తొమ్మిదేళ్లలో దేశవ్యాప్తంగా నిరుద్యోగిత బాగా పెరిగింది
- షెడ్యూల్ కులాలకు ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో బీఆర్ఎస్ విఫలం
- ఖమ్మం నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన రోడ్ షోలో త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్



**టీ మీడియా, నవంబర్ 24, ఖమ్మం**

బీజేపీకి బీఆర్ఎస్ మినహాయింపు కాదని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ పేర్కొన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణకే కాదు దేశానికి అతి ముఖ్యమైనవిగా భావించాలన్నారు. దేశాన్ని విభజించి పాలించే రీతిలో బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. స్వాతంత్ర్య వ్యవస్థను అణచివేస్తుందని తెలిపారు. అందుకే బీజేపీ వ్యతిరేక పార్టీలను ఏకం చేస్తున్నామని చెప్పారు. తెలంగాణలోనూ ఈ రకంగా ముందుకు వచ్చామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ల 9 ఏళ్ల పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు, నిరుద్యోగిత బాగా పెరిగాయని అన్నారు. ఖమ్మం నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ విజయాన్ని కాంక్షిస్తూ త్రీటౌన్ లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల రోడ్ షోకు మాణిక్ సర్కార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఖమ్మం గాంధీచౌక్ లో ప్రారంభమైన రోడ్ షో 3 టౌన్ వ్యాప్తంగా కొనసాగింది. స్థానిక బోస్ బొమ్మ సెంటర్లో ఈ రోడ్ షో ను ఉద్దేశించి త్రిపుర మాజీ సీఎం మాట్లాడారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలని కోరారు. దేశంలో వ్యవసాయదారులు, కూలీలు, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేసిన బీజేపీని ఓడించాలనే నినాదంతో దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా తెలంగాణలోనూ ఇదే నినాదంతో ముందుకు వచ్చామన్నారు. 19 స్థానాల్లో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) ఏదో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కాదు.. తమ పార్టీ అభ్యర్థులను అసెంబ్లీకి పంపితే ప్రజాస్వామ్య హక్కులపై ప్రశ్నిస్తారని తెలిపారు. 50 ఏళ్లలో పెరిగిన నిరుద్యోగం కంటే బీజేపీ పాలనలో ఈ తొమ్మిదేళ్లలో గణనీయంగా పెరిగిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, ప్రజల్లో కొనుగోలు శక్తి బాగా తగ్గిందన్నారు. దేశాన్ని విభజించి పాలించాలనే యోచనతో ఉన్న బిజెపి కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతుంది అన్నారు. ప్రజా పోరాటాలను అదుపు చేయలేక పౌర హక్కులను అణచివేస్తుందన్నారు. రాజ్యాంగం పైనా దాడి చేస్తుందని తెలిపారు.

### బీఆర్ఎస్ కూడా మినహాయింపు కాదు...

బిజెపికి బీఆర్ఎస్ పాలన కూడా ఏమాత్రం మినహాయింపు కాదని మాణిక్ సర్కార్ తెలిపారు. రాష్ట్రంలోనూ నిరుద్యోగిత బాగా పెరిగింది అన్నారు. షెడ్యూల్ కులాలకు ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. విద్యా, ఆరోగ్యం ప్రైవేట్, కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిందని చెప్పారు. ప్రజాస్వామ్య హక్కులను ప్రభుత్వం అణచివేస్తుందని, మీడియాను కూడా స్వేచ్ఛాయుతంగా పనిచేసుకోనివ్వడం లేదని ఆరోపించారు. సీపీఐ (ఎం) లాగా ప్రజా అనుకూలంగా పోరాడే పార్టీలు, అభ్యర్థులు ఎవరైనా ఉన్నారో ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. 40 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాడుతున్న యర్రా శ్రీకాంత్ ను గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు.

### సీపీఐ (ఎం) ప్రజలను నమ్మితే ఇతరులు డబ్బులను నమ్ముకున్నారు: పోతినేని సుదర్శన్

సీపీఐ (ఎం) ప్రజలను నమ్మితే ఇతర పార్టీలు డబ్బులు నమ్ముకున్నాయని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. రూ.మూడు, రెండు వేల చొప్పున పంపకాలు మొదలయ్యాయని తెలిపారు. అదంతా కష్టజీవుల సంపదే అన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, మార్కెట్ తరలింపు.. ఇతర ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర సిపిఐ(ఎం) అభ్యర్థికి మాత్రమే ఉందని గుర్తు చేశారు. పార్టీలు మారే వాళ్లకు ఓట్లు వేయ్యాలా.. మారని వాళ్లకు వేయాలా ఆలోచించి ఓటేయాల్సిందిగా అభ్యర్థి యర్రా శ్రీకాంత్ కోరారు. ఈ రోడ్ షోలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు వై. విక్రమ్, కార్పొరేటర్లు యల్లంపల్లి వెంకట్రావు, యర్రా గోపీ, సీపీఐ (ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీనివాస్, ఎస్ నవీన్ రెడ్డి, తుమ్మా విష్ణు, పి.రమ్య, భూక్యా శ్రీనివాస్, బండారు యాకయ్య, రమేష్, వజినేపల్లి శ్రీనివాస్, యర్రా రమేష్ పాల్గొన్నారు.

# ఆప్ ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ ఎందుకు చర్చించకూడదు

- సుప్రీంకోర్టు



**టీ మీడియా, నవంబర్ 24, న్యూఢిల్లీ :**

నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకంపై ఢిల్లీ ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య వివాదంలో సుప్రీం కోర్టు శుక్రవారం జోక్యం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం మంగళవారం సమర్పించనున్న అర్హులైన అధికారుల జాబితాపై ఇరువర్గాలు చర్చించుకోవాలని ఆదేశించింది. నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేశ్‌కుమార్ పదవీ కాలాన్ని పొడిగించడంపై ఆప్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్ ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్నారు. అయితే, ఆయననే కొనసాగిస్తారా? లేదంటే కొత్తవారిని ఎంపిక చేస్తారా? అనే దానిపై తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా లెఫ్టినెంట్ గవర్నర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఆప్ ప్రభుత్వం వాదిస్తోంది. ఢిల్లీలో పరిపాలన సేవలపై నియంత్రణను లెఫ్టినెంట్ గవర్నర్‌కు అప్పగిస్తూ కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద ఆర్డినెన్స్‌ను కూడా ఆప్ ప్రభుత్వం సవాలు చేసింది. తమను సంప్రదించకుండా లెఫ్టినెంట్ గవర్నర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని నియమించడం సరికాదని ఢిల్లీ ప్రభుత్వం వాదిస్తోంది. ఢిల్లీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఇప్పటి వరకు ఢిల్లీ ప్రభుత్వమే నియమించేదని అభిషేక్ సింఘ్వీ పేర్కొన్నారు. అయితే ఇటీవల కేంద్ర తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పేరుతో లెఫ్టినెంట్ గవర్నర్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఈ నిర్ణయాన్ని ఆప్ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.


# మంత్రి నిరంజన్ రెడ్డి గెలవాలని ప్రత్యేక పూజలు

- 101 కొబ్బరి కాయలు కొట్టిన తమ్మలి రామకృష్ణ



**టీ మీడియా, నవంబర్ 24, పెద్దమందడి:**

శ్రీ రామలింగేశ్వర ఆలయంలో 101 కొబ్బరికాయలతో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నాయకులు తమ్మలి రామకృష్ణ. వనపర్తి నియోజకవర్గంలో మంత్రి నిరంజన్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తమ్మలి రామకృష్ణ ఆధ్వర్యంలో మోజర్ల రామలింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర%శీ%లో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా అంటూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. వనపర్తి జిల్లా సాధన, రోడ్ల విస్తరణ, అనేక కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఈ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి కెసిఆర్ అధికారం చేపట్టడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. నియోజకవర్గంలో చేసిన పలు అభివృద్ధి పనులను మంత్రి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలుపొందించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సతీష్, నాగరాజు, సర్పంచ్ సునీత తిరుపతయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, బాలకృష్ణ, మరియు, గ్రామ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి, జిల్లా మత్యకార డైరెక్టర్ పుట్ట బాలరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు నరేష్ ముదిరాజు, నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో చిన్న మందడి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రవి ముదిరాజ్ తో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ నుండి శుక్రవారం మంత్రి నివాస గృహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో వేరు వేరుగా పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో మంత్రి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి జరుగబోయే అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పార్టీలోకి చేరడం జరిగిందని వారు వివరించారు. పాత కొత్త నాయకులు కలిసి కట్టుగా పని చేసి విజయంలో భాగస్వాములు కావాలని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. పార్టీలో పని చేసే వారికి ఎల్లపుడు సముచిత న్యాయం ఉంటుందని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, గ్రంధాలయ చైర్మన్ లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, పార్టీలో చేరిన వారు వార్డు మెంబర్ రాఘవేందర్, కురుమూర్తి తదితరులు ఉన్నారు.



# కేసీఆర్ మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం

**టీ మీడియా, నవంబర్ 24, పెబ్బేరు:**

పెబ్బేరు పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో శుక్రవారం కేసీఆర్ మేనిఫెస్టో ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. పెబ్బేర్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, పట్టణ మార్కెడ్ యాడ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి అధ్యక్షతన 12వ వార్డు కౌన్సిలర్ మేకల సుమతి ఎల్లయ్య యాదవ్ ఇంటింటికీ కలియ తిరుగుతూ సీఎం కేసీఆర్, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలైన ఆసరా పెన్షన్లు, వితంతు, వికలాంగుల పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి, కేసీఆర్ కిట్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు బీమా, గ్రామాలలో సిసి రోడ్లు తదితర అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించారు. రాష్ట్రము జిల్లా మరింత అభివృద్ధి పథంలోకి వెళ్లాలంటే వనపర్తి నియోజకవర్గం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని వార్డు ప్రజలను కోరారు. తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేయాలని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యేగా అధిక మెజారిటీతో గెలిపించుకుందామని వార్డు ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో మేకల ఎల్లయ్య, యూత్ సభ్యుడు బజార్ బాలకృష్ణ కుమ్మరి రాజు కుమ్మరి నరేందర్ బిఆర్ఎస్ నాయకులు, కాలనీ యువకులు పాల్గొన్నారు.



# బిజెపి అధికారంలోకి వస్తే వరికి మద్దతు ధర చేస్తాం


- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞ రెడ్డి బూజల

**టీ మీడియా, నవంబర్ 24, వనపర్తి బ్యూరో :**

ప్రజలను ఉద్దేశించి వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి అనుజ్ఞ రెడ్డి బూజల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్ గల రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల అప్పులపాలు చేసి, ఉద్యోగులకు పెన్షనర్లకు మొదటి తారీకు జీతాలు ఇవ్వడం లేదని, 50 ఇండ్లకొ బెల్టు షాపుతో రాష్ట్ర ప్రజలను తాగుబోతులుగా మారుస్తున్న అసమర్థ సీఎం కెసిఆర్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే వరి మద్దతు ధర 3100/- చేస్తామని, పుట్టిన ఆడపిల్లకు రెండు లక్షలు బ్యాంకులో డిపాజిట్, సంవత్సరానికి నాలుగు ఉచిత సిలిండర్లు, పెట్రోలు డీజిల్ జీఎస్టీ పరిధిలోకి, డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా ల్యాప్ ట్యాప్ పంపిణీ, ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం, గ్రామీణ పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ, ప్రతి కుటుంబానికి సాలీనా 10 లక్షల ఉచిత వైద్య బీమా, గ్రామ పంచాయతీల అభివృద్ధికి బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధి, జాబ్ క్యాలెండర్ రూపకల్పనతో టీఎస్పీఎస్సీ ద్వారా ప్రతి ఆరు నెలలకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి రెండు లక్షల 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్రంలో బిజెపి గెలిస్తే నరేంద్ర మోడీ సారథ్యంలో డబుల్ ఇంజన్ సర్కారుతో తెలంగాణను వేగంగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని కావున ప్రజలంతా ఒకసారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు.ప్రచారంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు బిజెపి మండల అధ్యక్షుడు, కందిరీయ తండా సర్పంచ్ ఎద్దుల దేవేందర్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు గజరాజుల తిరుమలేష్, ఓంప్రకాష్ చారి, గుంటి శివ, రాఘవేందర్, బూత్ కమిటీ అధ్యక్షులు నరేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, నవంబర్ 24, ముత్తారం :**



పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం కేంద్రంలో ని 6 గ్యారంటీల గురించి వివరిస్తూ ఇంటింటా తిరుగుతూ ప్రచారంఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ముత్తారం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రచారం చేయడం జరిగింది. ముత్తారం మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు తుటి రజిత రఫి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల కార్డులను ప్రజలకు వివరించి పంపిణీ చేయడం జరిగినది తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి ,రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని చెప్పడం జరిగింది.మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు ప్రతి నెల రూపాయలు 2500, లు 500 కి గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. రైతు భరోసా పథకం కింద ప్రతి రూ.15000 లు రూ 12000, లు కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు వరి పంటకు రూపాయల 500 బోనస్.గృహ జ్యోతి పథకం ప్రతి ఇంటికి అవసరాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇంటి పథకం ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి 5 లక్షలు అందించనున్నారు. యువ వికాస పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, చేయూత పింఛన్ ఆసరా పెన్షన్ 4,000/- రూపాయలకు పెంపు కల్పించనుందని తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుక

**టీ మీడియా, నవంబర్ 24, లక్షెట్టిపేట :**

లక్షెట్టిపేట మున్సిపాలిటీలో ని వైష్ణవి మహిళ డిగ్రీ కళాశాలల్లో ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినియర్ విద్యార్థులు జూనియర్స్‌కు ఆటపాటలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి కళాశాల చెర్మెన్ రమేష్ చంద్ జైన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాలేజీకి వచ్చిన ఫ్రెషర్ విద్యార్థులందరినీ హృదయపూర్వకంగా స్వాగతించి సాధ్యమైనంత ఉత్తమమైన బోధనా వనరులు,ఆచరణాత్మక ఎక్స్‌పోజర్, శిక్షణా పద్ధతులతో సన్నద్ధం చేయడానికి మేము సాధ్యమైన ప్రతిదాన్ని చేస్తామని,తద్వారా జీవితాన్ని, వృత్తిని సవాలుతో కూడిన ప్రపంచం కోసం రూపొందించుకోగలుగుతారని తెలిపారు.అదనంగా సామాజిక విలువలు, వ్యక్తిగత శ్రేష్ఠత, ఇతరుల పట్ల సూత్రాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లు చక్రపాణి,అభినయ్, వెంకట్, లెక్చరర్స్ లింగయ్య బాబీ,తిరుపతి,కిషోర్,విజయ్,కుమార్,నవీన్ అప్సర్,మాధురి సంగవీ,మహేశ్వరీ,ప్రమోద పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.



# బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేసిన గోపి

**టీ మీడియా, నవంబర్ 24, ఖిల్లా ఘనపురం:**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి విచ్చేసిన వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ గౌడ్ వారిని కలిసిన కమ్మరి గోపి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు బస్సులు చాలా అవసరం ఉందని కోరారు. ముఖ్యంగా అప్పారెడ్డిపల్లి సల్కలాపూర్ మల్కిమియాన్ పల్లి తండాలు అలాగే షాపూర్ షాపూర్ తాండా ఆముదము బండ తండా గార్లబండ తండా కర్నే తండా విద్యార్థినిలు విద్యార్థులకు ఉదయం సాయంత్రం బస్సు సౌకర్యం లేక కాలినడకన 5 6 కిలోమీటర్లు నడచి ఖిల్లా ఘనపురానికి వచ్చి విద్యను అభ్యసిస్తున్నారు. కనుక విద్యార్థుల అవసర నిమిత్తం బస్సులను నడపగలరని డిపో మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే మానాజీపేట గ్రామానికి బస్సులు నడిపే విధంగా చూడాలని కోరారు.

# పరుగు పందెంలో ట్రినీటి స్కూల్ విద్యార్థినికి ద్వితీయ స్థానం

**టీ మీడియా, నవంబర్ 24, లక్షెట్టిపేట :**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా స్థాయి పోటీలు చెన్నూర్ లో జరిగిన అట్లేటిక్స్ 200 మీటర్ల పరుగు పందెం లో లక్సెట్టిపెట్ ట్రినీటి హై స్కూల్ కి చెందిన రితిక ద్వితీయ స్థానం లో జోనల్ స్థాయికి ఎంపిక కావడం జరిగింది,ట్రీనిటీ డైరెక్టర్ డాన్ డోమినిక్,ప్రిన్సిపాల్ జోసెఫ్, వైస్ ప్రిన్సిపాల్ రాహుల్ ఉపాధ్యాయులు పి.టి లు అభినందించారు.